
Reg. No. M. 2580 సంవత్సర చందా రు ౪ లు

సం॥ చందా రు ౪ లు




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము ౨ | శనివారము ౨౬-౧౧-౩౨ నెల్లూరు | సంచిక ౧౨

## మంగలైతేనేమిరా మరి మాదిగైతేనేమిరా!

—(o)—

(అన్నమైతే నేమిరా-మరి-సున్నమైతే నేమిరా)

మంగలై తేనేమిరా—మరి—మాదిగై తేనేమిరా!
మాటనిలకడగలిగియుంటె—మంగలే హెచ్చౌనురా॥మం॥
కపటమునంగలివదలరా—నీ—యుక్తులతోపనియేమిరా
మడకపట్టే రైతుకంటెను—మాద్యసుకలిచాలురా॥మ॥
పేదలయితేనేమిరా—మరి—సాదలయితేనేమిరా
భేదభావము జనసేవ జేసితె—పేదతామే హెచ్చురా॥మం॥
కులముతోపనియేమిరా—మరి—గుణముగలిగి తేచాలురా
కులముపెద్దలై నీచగుణులై—కుంగిపోతున్నారురా॥మ॥
చదువుతోపనియేమిరా—గుణ—సంపదయుంటేచాలురా
చదువుకొన్న ద్రోహికంటే—చాకలోడే హెచ్చురా॥
వేదాంతపుగోడవరా—ఇది—వెలికి తేకనుపడునురా
దొంగచిలుకనువనముకంపితె-దోచుకొంటదితెలియరా॥మ
దొంగవాడిభార్యరా-అది-ఎదకుముండమోపెరా-దొంగ
వెధవల, లంచగొండుల తోలచివేసేమేలురా॥ మం॥
కండ్లుగలిగిన ఫలమురా—నిజ—గతులనరయుటకొరకేరా
కండ్లముందరదోచుచుంటె—కాంచలేవదియేమిరా॥మం॥
జాటకత్తుల చిక్కురా—ఇది—జాటజాపితే చచ్చురా
అంటికరిగి పక్షిలోనే-జాట ప్రాణములుండురా॥మం॥
పక్షిజూస్తే కొద్దిరా—దీని—పలుకుజూస్తే ఘనమురా
గండభేరుండంబు సంతతము—గడగడవణికేనురా మం॥
ఉరులుగొరికే పక్షిరా— ఇది—యుండుకొనుటచేటురా
మరిచిన త్రిప పెట్టుకొంటె—గొరిగివేసి జావురా॥మం॥
ద్రోహచింతలుమానరా—నీద్రోసగులన్నియు తొలగురా
వెర్రి తొర్రి వంగతిప్ప—వెర్రి వేదాంతమురా॥

———

# తణుకుతాలూకా జమీందారీరైతు మహాసభ

## మండేశ్వర శర్మగారి అధ్యక్షోపన్యాసము.

తే 5_11_32 దిన ' ఆయిన ప్రమ గ్రామమున సమావేశమైన తణుకుతాలూకా జమీందారీ రైతుసభకు అధ్యక్షత వహించినదె, మండేశ్వర శర్మగారి అధ్యక్షోపన్యాస సంగ్రహము.

భూపుత్ర సోదరులారా!

దేశచరిత్రయందును జమీందారీరైతు ఉద్యమ చరిత్రయందును కూడ ప్రాముఖ్యమైన యీతరుణమున సమావేశమైన యీతాలూకా మహాసభ ధన్యమైనది. దేశములోని భూభాగములో సగమునకు పైగా జమీందారులకు చెందియున్నది. దేశపు ఆర్థికాభివృద్ధికి అవసరమైన నదులు తటాకములు ఖనిజములు అరణ్యక సంపత్తు అధికముగా యీ జమీందారీలలో నిరుపయోగముగ పడియున్నది. దేశములోని జన సంఖ్యలోను ఓటర్ల సంఖ్యలోనుకూడ అధిక భాగమీ జమీందారులలోనే యున్నారు. కాని దేశముయొక్క అజ్ఞానమునకు దారిద్ర్యమునకు సంఘీభావపులేమికి యీ జమీందారీ ప్రదేశములే గర్భగుడ్లు. భారతదేశపు ఆర్థిక సంపదకు వెన్నెముక అయిన జమీందారీ రైతుల ఆర్థికపరిస్థితి బాగుపడినగాని దేశమునకు దుట్టి శాంతి సౌఖ్యములు నుండజాలవు.

నేడు రష్యా, ఇటలీ, అమెరికా, మున్నగు దేశములలో కృషీవలుని యభివృద్ధికై యనేక జయప్రదమైన పరిశోధనలు చేయబడుచున్నవి. రష్యాలో నేటికి యించుమించు పరిసమాప్తమైన పంచ వర్ష విధానము (Five year plan) క్రింద దేశములో యించుమించు ప్రతిశక్తికిని వృత్తి కల్పింపబడినది. పంటలుదిగుబడి రెట్టింపుకు వృద్ధియైనది. ,, వాల్గా" నదిలోనుండి తీయబడిన విద్యుచ్ఛక్తివలన సదరు జిల్లాలోని ప్రతిగుడిసెలోను కూడ విద్యుచ్ఛక్తితో పంటలు జరుగుచున్నవి:— సంకల్ప బలమున్నచో మనముగూడ ఆదేశములవలె నార్థికాభివృద్ధిని పొందగలము.

### హెచ్చు శిస్తులు.

1871 సంవత్సరము ఆ ప్రాంతములలో వచ్చిన చొక్కలింగము పిళ్ళె కేసులోని హైకోర్టు తీర్పునకు పిమ్మట 1908 సంవత్సరపు ఎస్టేట్సులాండు చట్టమునకు పూర్వమును జమీందార్లు రైతులపై

> **కుమారరాజాగారూ!**
> ఇది మాట తప్పుట కాదా?
>
> సన్ 1336 ఫసలీ సుక్తి బజాయి ముజరా బాపతు మాచేత ప్రోనోట్లు వ్రాయించుకొంటిరే! మేము కోర్టునోటీసు లిస్తే ప్రోనోట్లు వాపసు యిస్తామంటిరే! తమకూ, తమతోటి తోడిపెండ్లికొడుక్కూ యిద్దరికీ ఓట్లు యిస్తిమే! మా ప్రోనోట్లు యిచ్చినారా?
>
> అవన్ని యిప్పుడు దావాల కెక్కిస్తున్నారటనే! ఇదేం న్యాయమయ్యా!
>
> ఈలాచేస్తేఇకముందుమీమాట లెవరు నమ్ముతారు?
>
> ఇతటనయినా మాప్రోనోట్లు మాకు ఖాన పార వెయ్యించి మాట దక్కించుకోండి ప్రభో!
>
> " నీపాదసేవకుడగు రయితు "

శిస్తులను విపరీతముగా హెచ్చించిరి. ఎస్టేట్సులాండు చట్టము సదరు శిస్తులయొక్క న్యాయాన్యాయములనుగూర్చి విమర్శింపబూనలేదు. పైగా ఈ అధిక శిస్తులనే యిరువది సంవత్సరముల కొకసారి గింజల ధరలు హెచ్చినను కారణముచే నొప్పున రు 1 కి రు 0-2-0 చొప్పున హెచ్చించుటకు అవకాశమీయబడినది. కాలమాన స్థితినిబట్టి రైతువారీ రైతు వల్లనైనా రివిజను పొందుటకు జమీందారీ రైతునకు హక్కులేదు. ఇక కోర్టుద్వారా స్టాంపుఖర్చులు ప్రయివేట్లు పెట్టి తినుటకు తూనులేని రైతు దావాకు దిగుట అసంభవము.

ప్రస్తుత ఆర్థిక స్థితి జమీందారీ రైతును మతింత క్షీణింపజేసినది. ప్రక్కరైతువారీ భూమి అయిదురూపాయల రేటుకలిగియుండగా జమీందారీ తరాయితీ ఎకరమునకు 15 రూపాయలచొప్పున రేటుకలిగియుండుట చేసెనుగుడును. ప్రస్తుత ఆర్థిక స్థితి యీ హెచ్చు శిస్తులను మతింత హెచ్చించినది. సదరు హెచ్చుశిస్తులోను ఇదివరలో ధరలప్రకారము రెండున్నర బస్తాలను పన్నునిమిత్తమమ్ముటచే కష్టమని తోచిన రైతు నేటి ధరప్రకారము అయిదుబస్తాల నమ్మినగాని పన్నుభారమునుండి విముక్తుడు కాజాలడు.

### ఎస్టేటులాండుచట్ట సవరణ

ఎస్టేటులాండు చట్టము రైతునకుగల సాగుహక్కును కొంతవరకు స్థిరపరచినను పారబంజరు" స్వంత సేద్య" హక్కులక్రింద పూర్వ నిరంకుశత్వమును సాధించుచున్నది. నీటివసతులు మరమ్మతు చేయడము విషయములో పశువుమేత రైతులకు అడవులు కంచలలో గల హక్కులను కాపాడుటలోను పట్టాలు మార్పిడిలలోను న్యాయస్థాన నిర్మాణము, దానివిధానములోను దేశాభివృద్ధికి ప్రతికూలముగను రైతులపట్లన్యాయ వ్యతిరేకముగను ఉన్నది. ఇవియిట్టి లోపములు సవరణ కావలెనని ఆంధ్ర జమీందారీ రైతుసంఘము, నెల్లూరు, పశ్చిమగోదావరి, గంజాము, విశాఖపట్టణము మున్నగు జిల్లాలు, సంఘములు, పవరాపు రాజధాని రైతుసంఘములవారు ఆందోళనము చేయుచుండిరి. ఆంధ్ర జమీందారీ రైతు సంఘమువారు ఒక ఉపసంఘమును నియమించి యిందునుగూర్చి ఒకసవరణ విధానమును సూచించిరి. కాని కోర్టుకుపోకగా రాయి ప్రతిపాదింపబడినది. 20 సంవత్సరములనుండి రైతులు ఆతురతతో వేచియుండగా 1931 సంవత్సరములో ప్రభుత్వమువారొక సవరణ చట్టము శాసనసభలో ప్రవేశపెట్టిరి. ఈ బిల్లు పైదోషములను నివారింప బూనలేదు గదా అడవి మేత పసులను, చేపలపాట మొత్తము, శిస్తులను నిర్ణయించుటక్రింద చేర్చుటను, లంకలను రైతి, నాకరైతిగా విభజించుటను, జలాశయముల మరమ్మతు విషయములో పెట్టుబడిలకు ధరావతు ఏర్పాటుచేయుటను, కొన్ని అపకృతులను కూడ సూచించియున్నది. జమీందారుల ప్రాబల్యములో నుండి రైతులకు విముక్తినియ్యలేకపోయినది, అవసాన కాలములోనున్న ప్రస్తుత శాసనసభలో ఇట్టిబిల్లు పెట్టుటకు వీలులేదని పైసంఘములున్ను అనేక రైతు మహాసభలున్ను తీర్మానించినవి. కాని ప్రభుత్వమువారు వినలేదు. త

మద్రాసులోను సవరణబిల్లునకు కూడ సభలో దీనితో పాటు అవకాశమియ్యవలెనని ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలుకూడ ఆలింపబడలేదు. ఈసందర్భము లో గరిపాలెం వెంకటగిరిలో జరిగిన మహాసభలకు 144 సెక్షను ప్రయోగించుట కూడ మనకు తెలిసి యేయుండును.

ఈ సవరణబిల్లు జమీందారుల ప్రాబల్యము గల్గిన ఒక Select Committee కి పంపబడి వారి రిపోర్టుతో నేడో రేపో శాసనసభలో చర్చకు రానున్నది. ఇట్టికమిటీవారి చేతులలో ఈబిల్లులోగల ప్రతికూల సూచనలు మరింత ఘనీభవించినవి. ఇది సహించజాలక రైతుపక్షమున కొంతమంది మాట్లాడుట శ్రీ మునిస్వామి నాయుడు గారి జస్టిసు పక్ష నాయకత్వమునుండి ఉద్వాసనము గల్గుటకు గల కారణములలో నొకటి. ఇట్టి మహోద్యమములో జమీందారీ రైతులు తమన్యాయముకొరకై ధర్మబద్ధమైన పోరాటము చేయుటకర్తవ్యము.

కనుక మాప్రాంతములుగా జమీందారీ రైతులు సవరణ బిల్లు వచ్చువరకు శాసనసభ ద్వారమున దీక్షితులై నిలిచి శాంతపద్ధతుల సభ్యులకు తమ ఆవేదనమును విదితముచేసి శాసనసభను నాడు నిర్జనముగా చేయాల ఆత్మబలం లేదు మనకు లేదని నాకు తెలుసును. అట్టిదినములు నేను కృష్ణములోనైన చూచుటకు కోరుచుంటిని. ఈ బిల్లులో చర్చకురాకుండ నిరోధింప వలెనని తమ వోట్లను పొందిన ప్రతినిధులకు స్పష్టముగా తెలుపవలెను. గ్రామపంచాయితులు జిల్లాతాలూకాబోర్డులు మున్నగు ప్రజాసంస్థలు ప్రభుత్వ విధానమున్న ఈబిల్లును నిరసించుచు తీర్మానించి తమసానుభూతి చూపకోరుచున్నాను. ప్రభుత్వమువారు ఇప్పుడైన ఇందుకుగాను తాత్కాలము సహించుటధర్మము. ఇంతకాలమున్న చట్టములోని కొద్దిలోపాలు విపర్యయములు మరియొక సంవత్సరము వగరకు ఆగగలవు.

## జమీందారులు ప్రత్యేక ప్రాతినిధ్యం

జమీందార్లకు రైతుపక్షము కంటె ప్రత్యేక క్షేమములేదు. అందుచే వారు రైతుసంఘము ను సేవించి తద్వార వారి బలంపొంది శాసనసభలలో ప్రవేశింపవలెనేగాని వారికి ప్రత్యేక ప్రాతినిధ్యము అంగీకరింపబడరాదు. ప్రస్తుత ఆచారము ప్రకారము కూడ వారు "రైతువల్ల ప్రభుత్వపు ఆదాయము వసూలు చేయువారు" గా పరిగణింపబడుచున్నారు (Formers of Public Revenue) ఈసందర్భములో లోథియాన్ సంఘము మార్గానిస్తే ప్రభుత్వము చేసిన సూచనలను మన మంగీకరింపజాలము.

నేను మనము స్వరాజ్యము కొరకు తపించుటలో మనదేశము యొక్క అర్థికాభివృద్ధియే మన ముఖ్యోద్దేశ్యము. జమీందారులనిన వ్యక్తిగతముగా మనకు ఆగ్రహము ద్వేషభావము తప్ప మరొకటిలేదు. ఈ భావకల్పిత పరాకాష్ఠనైన నిలువబడిన నేను ధర్మపాలకులైన ఈ ప్రాంతపు పూర్వ జమీందారీ అనకాపల్లి అప్పారాయణిగారి దివ్యనామమును స్మరింపకుండ జాలను. గ్రామగ్రామములకున్న చెరువు దేవాలయములు నిర్మించి, ధర్మరాజని సామాన్యుల గీతాలలో ఆయన యశస్సు అమృతత్వం పొందినది. నిత్యల నిష్కళంక దేశాభిమానులు ప్రస్తుతజమీందారులలో గలరు వారినివ్యక్తి లందలి ప్రశంసనములు, సంఘ క్షేమదృష్ట్యా సర్వదృష్ట్యాపి మనము చేయువిమర్శనల కర్థం రాకూడదు. ప్రస్తుతమున్న ఈ జమీందారీ పద్ధతి ఆ సవరణయున్న దేశాభివృద్ధికి ప్రతికూలము సమస్యపరిష్కారమైనగాని దేశమునకై ఆర్థికాభివృద్ధియు కలుగ జాలదు. ఇందులకు 3 మార్గములు కనిపించుచున్నది.

(1) శాసనమూలముగా పర్మనెంటు సెటిల్ మెంటు రద్దుపరచి ప్రభుత్వము జమీందారీలను వశపరచుకొనుట (2) ఆస్ట్రేలియా దేశములోవలె ఈ జమీందారీలను కొనివైచుట (3) ప్రస్తుత యెస్టేటు ల్యాండు చట్టమును దేశ క్షేమ పరంగా వ్యక్తమంచును, విధానమునదనును, మార్చుట. ముఖ్యముగా సాగుబంజరు స్వంతశేరి హక్కులను తొలగించుట, శిస్తులను ఆర్థికస్థితి అజబాజు గవర్నమెంటు రేటును బట్టి సవరణచేయుట జలాశయములు మరమ్మతువిన యములలోను, నూతన నిర్మాణముల విషయములోను, పశువులమేత, రైతులకు అడవులు కంచెలలోగల హక్కుల భద్రపరచుటలోను, జమీందారు యొక్కయు, ప్రభుత్వముయొక్కయు, బాధ్యతల స్పష్టపరచుట, గ్రామక్షేమము నిమిత్తము జమీందారు తోడ్పడవలసిన బాధ్యతను నిరూపించుట మున్నగునవి జరుగవలెను. జమీందారుల చెప్పుబడినైన పడను రేటు క్రమాభివృద్ధి పొందునిర్ణయమున పన్నులు దింపబడవలెను.

వీటులో నొకట్రెండైన మరియొకటి జమీందారుల దృష్టిలో కఠోరములైన సూచనలుగా నగపడవచ్చును. కాని ఇందులో ఏ సూచనలను కూడ శాసనరూపమును దాల్చకుండ చేయుటకు జమీందారులే సమర్థులని మనవిచేయుచున్నాను. రైతుకోటి యొక్క ప్రస్తుత దైన్యస్థితి సంతాపమును పొంది వారి క్షేమమునకు అవసరమైన సంస్కరణములను హృదయ పరివర్తనముతో జమీందారులు తామే ప్రారంభించవలెనని సుముహూర్తమును గూర్చి నేను మనఃపూర్వకముగా కోరుచున్నాను. రైతులక్ష్య నివర్తించుటకు రైతు కష్టసుఖములలో తోడ్పడుటకు వారు సంసిద్ధులై యుండవలెను. ప్రస్తుత నాయకులు వివాదములు లేని తీరితములను వారు సరిచేయజాలం చవలెను. పరమేశ్వరసాక్షిగా నేనుచేసి రైతుకోటి యొక్క క్షేమమునకు వారు ధర్మకర్తలమని నమ్మవలెను.

సోదరులారా! నాయకత్వముయొక్కయు, పరిశ్రమయొక్కయు, గౌరవము పూర్తిగా మీరు గ్రహించవలెను. విశ్వపోషణకు ఆహారోత్పత్తికి ని మనము కృషిచేయనినాడు మనము భుజించుటకు కనధికారులమని మీరు విశ్వసించవలెను. దేశోద్ధారకమైన కర్తవ్య స్వదేశ దీక్షను మీరు బూనవలెను. ఇదియేనా ప్రార్థన.


## త్రిలింగ.

---

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. వలయువారీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు
"త్రిలింగ"
323, హైకోర్టు:
తండియార్పేట, మద్రాసు.

## "జమీందారీ రయితు"

ఇది 190 కోట్ల జమీందారీ భూమి నియున్న కోటికి, నీళ్ళకు, దూరస్థులై సకల బాధల ననుభవించు జమీందారీ రైతుల ఆర్థిక రాజకీయ హక్కులకై పోరాడు తెలుగు వారపత్రిక.

చందా తెలుగునాటికి సం 1 కి 4—0—0
[illegible] ,, 3—0—0
విడిప్రతికి 0—1—0

తే 12-12-32 ది నుండి మాత్రము ఈ క్రింది ప్రదేశములలో ప్రతి 1-కి 0-0-3 చొప్పున విక్రయించబడును.

పత్రికలు విక్రయించుచోటు వెంకటగిరి, నాయుడుపేట, పొదిలి, దర్శి

వలయువారు ఈ క్రింది విలాసమునకు చందా మనియార్డరు ద్వారా పంపి పత్రిక తెప్పించుకోవచ్చును.

మేనేజరు.
జమీందారీ రయితు పత్రిక,
గాంధీపేట, నెల్లూరు.

జమీందారీ రైతు.

శనివారము.

౨౭—౧౧—౩౭.

# స్థానిక సంస్థల పోటీ.

నెల్లూరుజిల్లాలో లోకలు బోర్డు యెన్నికలకు యీ నెల తే 14 ది నాడు నామినేషన్లు దాఖలు చేయబడినవి. (కావలి, కందుకూరు తాలూకాలకు తప్ప) మొత్తముమీద మునుపటివలె పోటీలు తీవ్రముగా నుండునట్లు కనుపించుటలేదు. జిల్లాబోర్డుకు నిర్ణయింప బడిన 52 స్థానములలో పందొమ్మిదింటికి పోటీలేకనే సభ్యులు యెన్నుకొనబడిరి. కొన్ని తాలూకా బోర్డులందు ముఖ్యముగా నెల్లూరు, కోవూరు లందు, అత్యధిక సంఖ్యాకులకు ప్రత్యర్థులే లేక పోయిరి.

ఇంతమాత్రమున మన జిల్లాయందు పార్టీపంతముతోగాని వ్యక్తి ద్వేషముతోగాని పరస్పర శాఖా వైమనస్యముతోగాని యెన్నికలు జరుగుటలేదని తలచుట పొరబాటు. ఇందుకొరకై మనలను మనమే మెచ్చుకొనుట అకారణ సాహసమే యగును.

జరుగుచున్న ప్రతిపోటీయు పైకారణములమూలమున మాత్రమే యనియు, రాజకీయాభిప్రాయముల ననుసరించిన కక్షలుగాని, కడకు ప్రజాసామాన్య లాభముల నాహాకేయు పార్టీలుగాని మన జిల్లా కపరిచితములని అనుభవజ్ఞులకు తెలియని విషయముగాదు.

ఆర్థిక విపత్తులలో మునిగి తేలు జమీందారీ గ్రామములందు మాత్రము రయితుసంఘము తరఫున అభ్యర్థుల నియామకము జరిగినది. తక్కినవానిలో చాల చోటులయందు వ్యక్తిపరమగు దృష్టియే! ఏ మార్గము నవలంబించిన యెడ నెక్కువ లాభమునో, గౌరవమునో, అధికారమునో పొందగలమను యోచన తప్ప ఇందు వేరు లేదు. ఈ దృష్టికి దోహదమొనరింప జాలు ప్రతియుక్తియు నన్వేషింప బడుచుండుట కాదనజాలము.

అట్లయిన యీ పరివర్తనమునకు కారణమేమి? ఇంతటి సహనమెట్లులు వడినది. ఇందులకు కారణములలో గొన్ని: మొదటిది—ఆర్థిక పరిస్థితులు. సిద్ధాంతములపై నాధారపడని వ్యక్తుల స్థానిక బలాబలముల నిర్ణయముపై ఫలిత మేర్పడవలసియుండుట రెండవది. అధికారవర్గమునకు సన్నిహితులుగా ప్రస్తుతమున్న వారికి, ఉండబోవు వారికి సర్కిళ్ళ విభజనము మొదలగు విషయములందు యెన్నికలలో గెలుపొందుటకు తగు సౌకర్యములు—అనుకూలములు యేర్పడుట మూడవది. కొల్లు మొదలగువాని మూలమున గ్రామముల సంఖ్య ప్రాముఖ్యత జనబాహుళ్యమునకు వ్యతిరేకమగు స్థలభాగనిర్ణయములు, ప్రతినిధి సంఖ్యా నియామకము నందు వ్యత్యస్తములు కలుగుట. నాల్గవది—ఓటర్లసంఖ్య పెరుగుటయు విరుగుటయు అధికార వర్గమువారి సౌజన్యముపై కృపాపరిపూర్ణ దృష్టిపై నాధారపడియుండుట యిట్టివి ఎన్ని యోగలవు.

ఇంతవరకు చెప్పవచ్చిన దేమన-పోటీలు తీవ్రముగ లేకుండుట వక్రమార్గ విజయమువలన ప్రజా సామాన్యమునందు గలిగిన తాత్కాలిక నిరుత్సాహ నిస్పృహలవలన నేర్పడిన జడత్వమేకాని అనవసర కల్లోలములకు ధనవ్యయములకు సందేహించెడు విజ్ఞానముయొక్క ఫలితము మాత్రమే కాజాలదు. దేశమునం దిట్టి జడత్వము నాపాదింపజేసిన వారును వక్రమార్గముల మూలమున సహజమగు స్పర్ధ కనుకూల వాతావరణమును నిర్మూలింపజేయు వారును అధికారబలమున నందులకు దోడ్పడువారును దేశాభ్యుదయము నరికట్టిన వారగుదురు.

చైతన్యమే ప్రాణ లక్షణము అదియే జీవకళ. పోటీలేకుండుట అభ్యర్థులకెంత సంతోషదాయకమైనను పోటీలేనిచో యెన్నికలు యుద్దేశమే భంగమగుచున్నది. పోటీ యున్నప్పుడు మాత్రమే అభ్యర్థుల గుణాగుణములను అర్హతానర్హతలను ప్రజలు గుర్తెరుగుట కవకాశము గలుగుచున్నది. విమర్శన భయములేనిచో నెట్టి వ్యక్తియైనను నిరంకుశుడై ప్రజాభిప్రాయమును తృణీకరింప జూచుట సహజము. తన కార్యముల ప్రపంచము గమనించుచున్నదనియు, అట్టికార్యముల నొనరింపనట్లు స్థానముల నధిష్టించుటకు ప్రజాసహాయ మవసరమనియు తెలుసుకొద్ది నప్పుడు మాత్రమే వారి శ్రేయాభివృద్ధి దృష్టియందుంచుకొనుట కర్తవ్యమగును. ప్రజా హిత జీవనముయొక్క మూలసూత్రమేయిది!

## తీర్పుల పత్రిక.

(తెల్గు లాజర్నలు.)

ఇది ప్రతి తే 1, 15, దులందు క్రిమినల్, సివిల్, రివిన్యూ, లోకల్ బోర్డులు, మొదలగువాటికి సంబంధించ్ని హైకోర్టుల ప్రివీకౌన్సిలు తీర్పులను యెవిడెన్సు, రెజిస్ట్రేషను, పార్టనరుషిప్పు మొదలగు ఆక్టులను, ఆక్టుల సవరణలను, ఆంగ్లభాషా పరిచయము లేనివారికి అత్యంతో ప్రకారముగా వుండునట్లు తెలుగున ప్రకటించు చుండును

చందా సం॥ 1కి రు 3-0-0 లు మాత్రమే

ప్రకాశకు మేనేజరు తీర్పులపత్రిక.
ఆంధ్రరంజనీ ప్రెస్, నెల్లూరు.

# నెల్లూరుజిల్లా లోకల్ బోర్డుల ఎన్నికలు.

—:o:—

ఎలెక్షన్ ఆఫీసరు న్యాయబుద్ధి.

నెల్లూరుజిల్లా ఎలెక్షన్ ఆఫీసరు వారు అను శీర్షిక క్రింద స్వతంత్ర పత్రికలో ప్రచురించిన వ్యాసమును బాగుగా చదివితిని. శ్రీ వారు మన నెల్లూరుజిల్లాయొక్క భాగ్యవశమున జిల్లా ఎలెక్షన్ ఆఫీసరుగా నియమింపబడిరనియు, వారు వోటర్ల లిస్టును తయారు చేయుటలో నిష్పక్షపాతముగ యుండిరనియు, అట్టి మహానుభావులును, ఉదారగుణ సంపన్నులును, దయాస్వరూపులును, నిష్పక్షపాతశీలురును, మనజిల్లాకు ఇంతకు ముందుగాని, యికముందుగాని లభించరనియు, మిగులకొనియాడిరి. ఆ పత్రికయందా వ్యాసమును చదివినంతనే నాకుకూడ, వారినిగూర్చి కొంత ప్రశంసచేయ వలయుననియు, నెల్లూరుజిల్లా లోకల్ బోర్డుల యెన్నికలలో జరుగు కొన్ని విషయములు జిల్లా వాసులకు తెలియజేయ వలయుననియు కుతూహల మానసుడ నైతిని.

మనజిల్లా లోకల్ బోర్డులయొక్క వోటర్ల లిస్టును అగస్టునెల తే 6 ది శ్రీ కే. జె. గజపతినాయుడుగారు, ఎలెక్షన్ ఆఫీసరువారు చేవ్రాలుతో ప్రచురింపబడినది. దానిమీద హక్కులు ఆక్షేపణలు తెలుపుకొనుటను సెప్టెంబరు తే 5 ది వరకు గడువు యివ్వబడినది. సెప్టెంబరు నెల తే 5 ది మధ్యాహ్నం పగలు 2 గంటలకు నెల్లూరుజిల్లా కావలి తాలూకా తాళ్ళపాళెం గ్రామమునుండి 230 వ్రాతమూలకమైన కౌలు హక్కు వోటర్లను కందుకూరు తాలూకానుండి షుమారు 1400 వ్రాతమూలకమైన కౌలు హక్కుదార్లను శ్రీ ఎలెక్షన్ ఆఫీసులో దాఖలుచేసిరి. సదరు హక్కులు పోస్టుద్వారా పంపక రెండు తాలూకాలనుండి యిద్దరు మనుష్యులు తీసుకొనివచ్చి దాఖలుచేసిరి.

ఆ నెల తే 12 ది సదరు హక్కులను సదరు ఆఫీసులో సి (కౌలుదార్లు) అను హక్కుదార్ల క్రింద ప్రచురపరచిరి. ఆ కౌళ్ళన్నియు తాత్కాలికముగ సృష్టింపబడినవని మువిచారణ చేసి సకరమైన కన్నన్ని తేలినచో వోటర్ల లిస్టునందు చేర్చవలయుననియు కావలి, కందుకూరు తాలూకాల నుండి కొంతమంది ఆక్షేపణలను దాఖలు చేసిరి. విచారణ సెప్టెంబరు తే 22 దికి వేయబడెను. కావలి, కందుకూరు తాలూకాల తరఫున మ॥రా॥శ్రీ బి. అన్నాస్వామయ్యరుగారిని వకీలుగా నియమించిరిగాని, వారిని 1630 వక్కాల్తా నామాలు దాఖలు చేయమని చెప్పుటచే సదరు ప్లీడరువారు వారి తరఫున వాదించుటకు వీలులేక పోయెను. తాళ్ళపాళెం గ్రామ కౌళ్ళను చూచుటకు 10 నిమిషములు పరిశీలించి, పరిశీలించిన అళహరి వెంకటనరసింహంగారు యీ క్రింది విధముగా కౌళ్ళన్నియు అబద్ధములని నిర్ధారణ చేసిరి.

(1) తాళ్ళపాళెం గ్రామములో యిలాకా 230 కౌళ్ళలో షుమారు, 100 కౌళ్లు శ్రీ వెంకట్రామిరెడ్డిగారును మునసబు షుమారు 80 కౌళ్లు శ్రీ ఆదిశేషారెడ్డిగార్లును, షుమారు 30 కౌళ్లు శ్రీ హరిశ్చంద్రారెడ్డిగారును, తతిమ్మా 20 కౌళ్లు శ్రీ దండి సుబ్బరామయ్యగారును, (కరణము) యిచ్చియుండిరి. వారు యిచ్చిన కౌళ్ళన్నియు మాలవారికని షుమారు 2 3 సంవత్సరములనుండి యిచ్చియుండిరి. 2-3 సంవత్సరముగా ఆ కౌళ్లు వ్రాయబడిన కాగితములు మాలవారి చేతనున్నను, నక్కమడతగూడ లేక బజారులో అమ్ము కాగితమువలె యేమియు నలగక యుండెను. అట్లు వుండుట మిగుల దుర్లభమనియు.

(2) సిరా, కాగితము, వ్రాతము వారు సాక్షి, సంతకము చేసినవారు అన్నిటియందు వకటిగానే యుండిరనియు,

(3) అన్ని కౌళ్ళలోను 0-50 సెంట్లు కంటె జాస్తి లేదు. అట్టిది దుర్లభమనియు,

(4) అంతచిన్న గ్రామములో 230 మంది కౌలుదార్లు యుండుట నమ్మతగినదనియు,

(5) వకయింటిలో యుండు మగవారిలో ప్రతివానిపేర వక్కొక్క కౌలు వున్నదనియు అట్టిది అంగీకరించ గూడదనియు,

(6) ఈ హక్కుదార్లకు తెలియకనే, యితరులు వారిపేర కౌళ్లువ్రాసి, హక్కులను ఎలెక్షన్ వారి ఆఫీసులో దాఖలు చేసిరనియు,

(7) కౌళ్లు యిచ్చినవారు తండ్రి, కొమారులును, గ్రామకరణముగా యుండిరనియు, వారి కుమారులలో శ్రీ వెంకట్రామిరెడ్డిగారు మునసబుగాయుండి, వారే వారు యిచ్చిన కౌళ్ళమీద, కౌళ్లు నిజమని సర్టిఫికేటు వ్రాసిరనియు అది అంగీకరించుటకు వీలులేదనియు,

(8) హక్కులయొక్క 3-వ నంబరు నమూనాలో వేయబడిన బొటనవ్రేలు గుర్తులు వారివిగావనియు, బట్టదిన్నె గ్రామములో విచారించగా వారికేమియు తెలియదని వారు కౌలుదార్లు కాదని వారు బొటనవ్రేలు గుర్తులు వేయలేదని చెప్పిరనియు, అట్టిది విచారించ వలయుననియు,

(9) కొంతమంది కౌలుదార్లు పైసర్లుగా యున్నారనియు,

(10) యింకా కొన్ని ఆక్షేపణలను చేసిరిగాని, శ్రీ ఎలెక్షన్ ఆఫీసరువారు యీ ఆక్షేపణలను త్రోసివైచి, అందరి పేర్లను వోటర్ల లిస్టునందు చేర్చిరి. శ్రీ ఎలెక్షన్ ఆఫీసరువారు ఎంత నిష్పక్షబుద్ధితో చేసినది బయల్పడును. అందుమీదట కందుకూరు, కావలి తాలూకాలనుండి శ్రీ డిప్యూటీ యినస్పెక్టరు గారగు బ్రా॥శ్రీ॥ యు. నరసింహ్మారావునాయుడిగారికి అప్పీలు చేసిరి. వారుగూడ శ్రీ ఎలెక్షన్ ఆఫీసరువారి నడతనే అనుసరించిరి. ఆక్షేపణలన్నియు, శ్రీ యినస్పెక్టరుగారు పంపిన 13 వ ఆర్డరు ననుసరించి, గ్రామాధికారుల సర్టిఫికేటును ఆధారముచేసి కొని నిరాకరింప బడినవి. అట్టి 13 వ ఆర్డరును కొట్టివేయవలయునని, అళహరి నరసింహ బత్తుల పేరారెడ్డిగార్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిరి. హైకోర్టువారు ఆ ఆర్డరును కర్చులతోటి కొట్టివేసిరి. అప్పీళ్ళు హైకోర్టువారి ఆర్డరును అనుసరించి పెండింగులో యున్నవి. అందుచేత కావలి, కందుకూరు తాలూకాల నామినేషన్లు ఆపుదల చేయబడెను.

## తాలూకాబోర్డు నామినేషనలు.

—(౦)—

నాయుడుపేట ఫిర్కా.

1. టి. వెంకటస్వామిరెడ్డిగారు, 2. దేవరా చెంచుసుబ్బయ్య, 3. ముప్పాళ్ళ సుబ్బరామరెడ్డిగారు, 4. (స్త్రీ ప్రతి రిజర్వుడు స్థానము) పుల్లాసం యింద్రయ్య.

వేమూంబాక ఫిర్కా.

1. దేగా చెంచురామిరెడ్డిగారు, 2. ముప్పాళ్ళ రంగారెడ్డిగారు, 3. కళత్తూరు వీరాస్వామిరెడ్డిగారు.

దాము. నెల్లూరు ఫిర్కా.

1. శ్రీనివాసులురెడ్డిగారు, 2. పృథివి మునుస్వామిరెడ్డిగారు.

యాకశిరి ఫిర్కా.

1. మారంరెడ్డి మునిరెడ్డిగారు,
2. జన్నారెడ్డిగారు.

మల్లాం ఫిర్కా.

.1 గొడవలూరు రాఘవులునాయుడుగారు, 2 కాళింగి చిన సుబ్రహ్మణ్యం శెట్టిగారు.

కల్లూరు ఫిర్కా.

1. బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డిగారు, 2. వంకాయలపాటి సుబ్బానాయుడుగారు.

సూళ్లూరు పేటఫిర్కా.

1. మారంరెడ్డి సుబ్బరాఘవరెడ్డిగారు, 2. వీరక వెంగలాద్రియశెట్టిగారు, 3. శ్రీనాథం మునిరత్నమయ్యగారు, 4, లలిశెట్టి వెంకటేశం శెట్టిగారు, 5. కళత్తూరు వీరాస్వామిరెడ్డిగారు.

హ రి జ ను ల రి జ ర్వు డు.

సూళ్లూరుపేట ఫిర్కా.

వెల్లూరు వీరాస్వామిగారు, 2. వేలూరు నడిపి వీరయ్యగారు.

తడ ఫిర్కా.

1. వేనాటి మునుస్వామిరెడ్డిగారు, 2. కే. సుబ్బరాఘవ రెడ్డిగారు, పురష్, బత్తులవలంరెడ్డి, 3. కళత్తూరు వీరాస్వామి రెడ్డిగారు.

మహమ్మదీయుల స్థానం.

1. యస్. యిబ్రహీం సాహెబుగారు.

వేనాడు ఫిర్కా.

1. పేట శ్రీనివాసులురెడ్డిగారు, పోటీ లేదు.

శ్రీహరికోట ఫిర్కా.

1. కాపునేడు సుబ్రాయులుగారు, పోటీ లేదు.

వెంకటగిరి తాలూకాబోర్డు.

వెంకటగిరి ఫిర్కా

1. జూపల్లి వెంకటాద్రిమారావు, 2. యినుకొండ నారాయణస్వామి, (Barber.)

మహమ్మదీయ స్థానము.

1. మహమ్మద్ ఖాజా దస్తగిరి, 2. షేక్ రంతుమియ్యా,

ఆది ఆంధ్రస్థానము.

1. కలపాటి చిన వెంచలు, 2. బోరు వెంచలు.

పారవోలు ఫిర్కా.

1. వేముల వెంకటరామయ్య, 2. జూపల్లి రంగయ్య.

క్రిస్టియన్ స్థానము.

1. పారి రాఘవులు, 2. పెల్లూరు వెంకయ్య, పురుష్ చక్రయ్య.

డక్కిలి ఫిర్కా.

1. వల్లం వెంకటకృష్ణయ్య, 2. కటికనేని కల్యాణరావు.

దగ్గవోలు ఫిర్కా.

1. కొండూరు వెంకటాద్రియ్య, 2. కటికనేని వెంకటరామారావు.

## పొదిలి నామినేషన్ల తగాదా.

మాకినేని నరసయ్యగారు జిల్లాబోర్డు కంట్రాక్టుతో సంబంధము కలిగియుండినందున ఎలెక్షను పోటీచేయుటకు అనర్హుడని జూపల్లి గురప్పనాయుడుగారు యెలక్షను ఆఫీసరుగారి వద్ద తే 5-11-32 ది నామినేషనుల పరిశీలన రోజున ఆక్షేపించిరి. నరసయ్యగారు తాను 12-11-32 తేదిన పెట్టుకొన్న అర్జీమీద జిల్లాబోర్డు యింజనీరుగారు యిచ్చిన తే 14-11-32 ది గల పత్రమ్మును దాఖలుచేసి తాను అర్హుడనైనానని. ఈ పత్రమ్ములో నరసయ్యగారి తాలూకు లెఖలు పూర్తి అయినవనిన్ని, వారిపేర కంట్రాక్టర్ల లిస్టులోనుండి తొలగింప బడినదనిన్ని వున్నది. ఎలక్షను ఆఫీసరువారు ఆక్షేపణను త్రోసివేసి నరసయ్యగారి నామినేషనును ఖాయపరచిరి.

ఎలెక్షను ఆఫీసరుగారి తీర్పుమీద స్వపరిపాలన కార్యదర్శి గారికి తే 21-11-32 దిన గురప్ప నాయుడుగారు ఆక్షేపణ అర్జీలు దాఖలుచేసిరి.

## బందెపైకం అంతర్ధానమగుట.

వెంకటగిరి డివిజన్ (1) అల్తూరుపాడు (2) తిర్థపాడు (3) నిడిగల్లు (4) వెంకటగిరి మొదలగు గ్రామముల తాలూకా బందెపైకం కొన్నిమాసములుగా గ్రామాధికార్లు ఖజానాకు పంపుచుండినట్లును వారికి మీషర్లుగాని యిర్శాలునామాగాని గ్రామాధికార్లకు చేరనట్లును, నేడు తేలబడినది. పొందు గుమాస్తా పరశురామయ్యగారిని సస్పెండులో వుంచబడియున్నది. ఈ కార్యంతయు గూడూరు సబ్ కలెక్టరువారి వల్ల సీలుచేయబడియున్నట్లును తెలియుచున్నది.

# కాళహస్తి.

## లోకల్‌బోర్డు ఎన్నికలు.

(స్వకీయ విలేఖరి.)

చిత్తూరు జిల్లా, కాళహస్తి తాలూకా బోర్డు, జిల్లాబోర్డు, ఎన్నికలు యిదివరకు పోటీలేకయే యున్నకొన్ని జిల్లాబోర్డు రెండుస్థానములు. ఆది ఆంధ్ర స్థానము వకటి, తాలూకాబోర్డు పదిస్థానము లున్న ఆది ఆంధ్ర స్థానం, మహమ్మదీయస్థానం వకటిగాక, యీ నెల తే 15 ది జరిగిన యెలక్షన్ తే 17 ది డిప్యుటీతహశీల్‌దార్ వారి ఆఫీసులో యెలక్షన్ ఆఫీసరు వారు లెక్కించగా యీ క్రింద విధముగా ఫలితమేర్పడినది.

జిల్లాబోర్డుకు

కాళహస్తి సర్కిల్. ఓట్ల సంఖ్య.

1. శ్రీ రాజాపానుగంటి వెంకటరంగా రాయనింగార్ వారు 1602.
2. ,, ఓయుగంటి యానాదిశెట్టిగారు 1008.

ఇందులో మొదటివారు గెలుపొందిరి.

నెలబల్లె, కారణి, సర్కిల్.

1. శ్రీ కొల్రపాటి వెంకటసుబ్బానాయుడు, గారు. 1700.
2. ,, చియ్యప వెంకటరెడ్డిగారు. 367.

ఇందులో మొదటివారు గెలుపొందిరి.

కాళహస్తి తాలూకాబోర్డుకు

కాళహస్తి సర్కిల్.

1. శ్రీ పి. వి. రామచంద్రరావుగారు. 631.
2. ,, పి. వెంకయ్యశెట్టిగారు. 463.

మొదటి వారు గెలుపొందిరి.

(స్త్రీల స్థానమునకు.)

1. శ్రీమతి. గాజాల అమ్మాయమ్మ అనే, జ్ఞానమ్మ. 591.
2. ,, ఉద్దండిగారి మునిసుందరమ్మ. 442.

ఇందులో మొదటివారు గెలుపొందిరి.

కొణతనేరి సర్కిల్.

1. శ్రీ గాలి, చంగమనాయుడుగారు. 513.
2. ,, కొల్రపాటి. వెంకటసుబ్బానాయుడు, గారు. 265.

యిందులో మొదటివారు గెలుపొందిరి.

ఆది ఆంధ్రస్థానమునకు.

1. శ్రీ భూచూరు, చంగయ్యగారు. 489.
2. ,, మాల, సంగయ్యగారు. 191.
3. ,, మాల, మునెయ్యగారు. 1.

యిందులో మొదటివారు గెలుపొందిరి.

# పాదిరి, దర్శి, రైతులగోల.

కుమారరాజాగారూ!

మొదట ఓట్లకొచ్చినప్పుడు "తుంగభద్ర" రెండోదఫా ఓట్లకొచ్చినప్పుడు "కృష్ణకాల్వ" తెస్తానంటిరే!

అవిఎక్కడదాకా వచ్చినవిస్వామీ!

అవిరాకముందే మళ్ళీవోట్లకొచ్చారే యీ తూరి గోదావరికాల్వ తెస్తారు కాబోలు?

మునీ, గుండ్లకమ్మ, నాంచ్లేరు, బోరణప్రవాగు, మొదలగువాగులుకూడా వస్తేటులో ప్రవహిస్తుంటే పేటిమొగలాంచి పదిరూపాయలు ఖర్చుపెట్టటానికి నోచుకోలేదే ఇక తుంగభద్ర తేమితెస్తారండీ?

"కూటికిలేక చచ్చేరైతు"

# సెబాస్! పెంచలురెడ్డి!

—(౦)—

వెంకటగిరి యిలాకా వజ్జావారిపాలెం కాపురస్తుడు నెమళ్ళపూడి పెంచలురెడ్డిగారు రాబోవుయెన్నికలలో తాలూకాబోర్డుస్థానమునకు రైతుసంఘపక్షమున అభ్యర్థిగానిలచిరి. ఈగ్రామఓట్లు తమకురావని తెలిసి కుమారరాజాగారు రేంజరుగారినిపంపి పెంచలురెడ్డిగారిని పట్టుకొనిరమ్మనిరి. 18 తేది రేంజరుగారు వచ్చి రెడ్డిగారిని నిర్బంధముగా సంస్థానములోకి పట్టుకపోయిరి. ఆరాత్రిజూపల్లివారిగృహములో విందు, పడక. రెడ్డిగారిని మార్చుటకు ఎన్నోవిధముల ప్రయత్నించిరి. కాని ఏమాత్రములాభము లేకపోయెను. చివరకు కుమారరాజాగారు స్వయముగా "మీరు యింకముందు సర్వకష్టములు పడబోయెదరు. జాగ్రత్త!" యని బెదరించిరట. కాని ఏమి బెదరించినను రెడ్డిగారు మెత్తబడక ధీరుడై నిలిచిఖండితముగా "మాఓటువ్వము రైతుపక్షమువారికే యిత్తును" అనిచెప్పిరట. చేయునదిలేక తర్వాత వదలివేసిరి.

(ఒక విలేఖరి.)

# పిచ్చివాడి పాటలు.

నెల్లూరు వెంకట్రామానాయుడు.

ఒక రాత్రి వెంకటగిరిలో నేను పడుకొని యుండగా వేకువజామున పాటలుపాడుకుంటూ నగ్నుడై దక్షిణదిక్కుగా ఒకపిచ్చివాడు పోతున్నాడు. అది చలికాలము. అతని ఒంటిమీద బట్టలేదు. కౌపీనమాత్రుడుగా వున్నాడు. అతడ్నివెన్నెల్లో అతన్నిదూరంగా వెంబడించి అతను పాడుతున్నపాటలు కొన్ని వ్రాసుకొంటూ పోయ్యాను. అతడెవన్నది జాడలేదు. అతనికే ఉత్తపిచ్చో జ్ఞానపిచ్చో తెలియదు. పాటల్లో సందర్భశుద్ధి నాకేమి గోచరించలేదు. అయినా పైనికంగా గుట్టుమట్టు తెలిసిన వేదాంతులకు అర్థమౌతుందేమోనని వ్రాస్తున్నాను. అతనన్నాడు సదా! ఈపాటలు బ్రహ్మంగారు వ్రాశారు. "అద్వైతమార్గం తెలిపినవారికి యిది అర్థంగాదా? నిస్సంశయం" అంటూ యీపాటతో ప్రారంభించాడు. ఈ పాటల్లో అంతరార్థమేమైనా వుంటే చదువరులు గ్రహించిన విజ్ఞులు వ్రాస్తే నేను అనాడు విన్నపాటలన్నీ ఒక్కొక్కటే వెలువరిస్తా.

వేటపకుని చెల్లారా—యిది—యెంద్రో హాపు పులుగురా—నేటికాడు దేవాసిస్తే కాటికం పేను నిజమురా. ఖం. రోగహారివమానరా—వివాసగు బన్నినము తొలగురా—తొలిగి మురికి పెంకప్పు వెరిగెదాంటెమురా.

## కాళహస్తి తాలూకాబోర్డు, జిల్లాబోర్డు, ఎలక్షన్.

జమీందారీ పక్షము తంత్రము.

కాళహస్తి తాలూకాబోర్డు మెంబర్ల ఎలక్షనందు పోలింగుస్టేషనులను నియమించుటలో ప్రెసిడెంటు, మెంబర్లు, స్థానములను విడనాడుట కిష్టములేక జన్మహక్కుగానుంచుకొన గోరినవారు గ్రామములను తమకనుకూలముగా విభజించి పోలింగు స్టేషనులను ఏర్పాటుగావించినటుల తోచుట పాఠకుల కతిశయోక్తి కాజాలదు. పూర్వపు మెంబర్లు ప్రెసిడెంటు, చేసిన మహోపాయములను సూక్ష్మముగ మెంబర్లు కాగోరువారు తెలిసికొన నంతటి అవకాశము లేకపోయినను తమకు గల విశేష పలుకుబడిచే జన్మహక్కు సంపాదించు కొనగోరిన వార్లను ఢీకొని గెలుపొందుటకు అవకాశము లభించి నందుకు సంతసింప వలసియున్నది.

8-వ సర్కిలుకు పూర్వపు మెంబరగు నెలబల్లిగ్రామము కాపురస్థుడు శ్రీయుత బియ్యపు వెంకటరెడ్డిగారికిని, కన్నలి గ్రామకాపురస్థుడు శ్రీయుత కన్నలి రామిరెడ్డి గారికిని పోటీజరుగ నుండుట తెలిసి రామిరెడ్డిగారికి పలుకుబడిగ నుండు చుట్టుప్రక్క 20 గ్రామములను పూరాను సర్కిళ్ళకు పంచిపెట్టి పెద్ద కన్నలి గ్రామము మాత్రము రామిరెడ్డికి (క్యాండిడేట్) ఏలాటి సంబంధము లేని యితర గ్రామములతో చేర్చి రాగులపాడు పోలింగు స్టేషనుగ నియమించిరి. మరల ఏకారణము చేతనో రాగులపాడు పోలింగుస్టేషనును రద్దుపరచి రామిరెడ్డిగారితో పోటీచేసి యుండు బియ్యపు వెంకటరెడ్డిగారి స్వగ్రామమగు నెలబల్లెను పోలింగుస్టేషనుగ మార్పుపరచిరి. పై సందర్భమును గురించి మద్రాసులోని, పున్నతాధికారులకు (ఫస్ట్ మినిష్టర్, లోకల్ బోర్డుల ఇన్స్పెక్టర్) ను, ఎలక్షన్ ఆఫీసర్ గారికిని ఆగష్టు మొదటి వారములో తెలుపగా పై యధికారులు ఏలాటి సౌకర్యమును కలుగజేసి రో కారైరి. మరల మూడవవారములో పైకనిన అధికారులకు తెలుపుకొనుటచే పాలమూర్చు గ్రామమును సబ్ పోలింగుగ ఏర్పాటు చేయబడినది.

తే 15-11-32 ది ఎలక్షను జరుగబడినది. పోలింగుస్టేషనుగ నుండు గ్రామము వెంకటరెడ్డిగారి స్వగ్రామమగుటచే రామిరెడ్డిగారి యిలాకావారికి అన్నపానాదులకుకూడ చోటివ్వక పోవుటచే, రామిరెడ్డిగారి స్వగ్రామమునుండి భోజన వసతులను కలుగజేసి కొనవలసినట్లు తెలసించినది. వ్యవహార విషయములయందు కడు తీవ్రతతోనుండుట ఒప్పిదమైనను; భోజనవసతులను కలుగజేయక, కలుగజేయదలచువారిని అభ్యంతర పెట్టునంతటి అవివేకమునకో కట్టుండెదని తలచుట కర్తవ్యము. ఇంతటి నిర్బంధముతో పట్టుదలగ కార్యము జరిగించినను, ఈ పోలింగునందు జమీందారీ రయితు పక్షముగనుండు శ్రీ రామిరెడ్డిగారు 512 వోట్లతో జయమొందుటయు, జమీందారీ పక్షపు అభ్యర్థి బియ్యపు వెంకటరెడ్డిగారు 368 వోట్లతో అపజయమొందుటయు కూడ జమీందారీ రయితులయొక్క పట్టుదలవలన జయము లభించినటుల ఊహింపదగియున్నది.

త్వరలో రానున్న శాసనసభ ఎన్నికలకూడ ఇట్టి కపట మహోపాయములను వన్ను జమీందారులకు మోసమివ్వక స్వలాభాపేక్షాపరులుగాక జమీందారీ రయితులెల్లరు తమపార్టీ వారినే జయమొందునట్లు చేయుటకు బద్ధకంకణులై యుందురుగాక యని కోరుచున్నాడను.

ఇట్లు,
ఒకవోటరు,
పెద్దకన్నలిగ్రామం.

## మంగలి విజ్ఞప్తి.

ఓటరు మహాశయులారా!

నేను మోపూరు వాస్తవ్యుడను. మొదల రైతును, వెనుకముంగలిని పేదవాడనగుటచే రైతుకష్టసుఖములు సంపూర్ణముగా తెలుసును. తెలుగు ఇంగ్లీషులో నాకు కొలదిపరిచయముకద్దు. అవకాశము లభించిన ప్రజాసేవ చేయ సంకల్పముకద్దు.

కావుననే కొందరు పెద్దల ఆదరాభిమానమున తాలూకాబోర్డుకు వెంకటగిరి టవున్ సర్కిలుకు అభ్యర్థిగా నిలచితిని.

నిమ్నజాత్యుద్ధరణకు పాటుబడు మహాశయులు నన్నభిమానించి, గెలిపించి, ప్రజాసేవకు ఒకమారు అవకాశమొసగెదరని నాప్రార్థన.

నాతో పోటీకి నిలిచిన జూపల్లి వెంకటరామారావుగారికొక మనవి! తాము యిప్పటికి 12 సం॥ లుగా తాలూకా, జిల్లా బోర్డులయందు ప్రవేశించి పనిజేసి తనిసియున్నారు.

నేనా నిమ్నజాతివాడను. మాకు రిజర్వేషన్ లేదు. యింతవరకు మావారికి ఎచ్చటను అవకాశమిచ్చినదిలేదు. పోటీలేకనే నాకు అవకాశమిచ్చి యుండవలసినది. అటులైనను చేయజాలకపోవుట విచారకరము. ఇంతట నైనను నన్ను అభిమానించి నా అభ్యర్థిత్వమును గెలుపొందించెదరని ప్రార్థించుచున్నాను. నాతో పోటీచేసి గెలిచినను [illegible] వల్ల కీర్తిప్రతిష్టలు రావుగాన [illegible] యుంచి నన్ను గెలిపింతురని ప్రార్థన.

మోపూరు }
22.11.32. }

ఇట్లు.
విధేయుడు సేవకుడు.
యినుకొండ నారాయణస్వామి.
మంగలి.